REG No M 2185 REG No N45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁ బడును.

హైదరాబాదు—దక్కను

GOLKONDA PATRIKA.

HYDERABAD Dn.

103/24

సంపుటము ౪ | ప్రమోదూతనామసంవత్సర ఆషాఢ బ॥ ౨ శనివారము 12—7—30 | సంచిక ౧౯

బెన్నుగారి ప్రసంగము

రుస్తుంఖాను నిర్ధైర్యము

గోలకొండనవాబు మహమ్మదు కులీకుతుబుశాహి పెనుగొండ రాజగు వేంకటపతిరాయలకుఁ జెందిన గండికోట దుర్గమును ఆక్రమించుకొని సంజాఖాను అను తనసర్దారుని కొంతసైన్యముతో అచ్చటనే నిలిపెను అందుపైని వేంకటపతిరాయలునూరువేల తెలుగు సైనికులను కూర్చుకొని తనరాజధానియగు పెనుగొండనుండి బయలు దేరిపోయి గండికోట దుర్గమును ముట్టడించెను కాని తురకలు దుర్గరక్షణమున అప్రమత్తులైయుండిరి.

వేంకటపతిరాయలు గండికోటను సాధించు ప్రయత్నములో మునిగియున్నప్పుడు అతనిరాజ్యముపైని మఱియొక [illegible] వచ్చుటకు మంచిసమయమని తలచి కులీకుతుబుశాహి సర్దారుడగు ముర్తుజాఖానునకు కొంతసైన్యము నిచ్చి పెనుగొండరాజ్యముపైకిఁ బంపెను ప్రభువుఆజ్ఞ తలనిడుకొని ముర్తుజాఖానువచ్చి పెనుగొండ రాజ్యములోని కర్నూలు, [illegible]కమును పట్టుకొనెను సుప్రసిద్ధములైన అచ్చటి దేవాలయములను ధ్వంసము చేసెను.

గండికోట ముట్టడించుచున్న వేంకటపతిరాయ లీసంగతివిని వెంటనే అతడు తనవద్దనున్న సేనలోనుండి మంచి పదివేలగుఱ్ఱపుదళమును విడదీసి ముర్తుజాఖానుని ఎదిరించుటకుఁ బంపెను అటుపిమ్మట, వేంకటపతిరాయలు మిగిలిన సేనలతో బయలుదేరి కర్నూలు నగరమునకు వచ్చెను.

ప్రచండసేనాసమేతుఁడై పెనుగొండపురవరాధీశుఁడు వచ్చిన మీదట ముర్తుజాఖాని ఆటలు సాగినవి కావు అతనియొద్దనున్న సేన వేంకటపతిరాయల సేనలకంటె మిక్కిలి తక్కువగా నుండెను. కావున ముర్తుజాఖాను ఎదురుగా వచ్చి వేంకటపతి రాయలను [illegible] చుట్టుపట్ల గ్రామములను దోచుకొనుచు రాయల సేనలకు వచ్చు ఆహారపదార్థములను కొల్లగొనుచు [illegible] వర్తించెను. ఇట్లు మూడుమాసములు జరిగెను.

ముర్తుజాఖాను మరియొక గోలకొండనవాబునకుఁ జెలి[illegible] ఆతఁడదనుమీద ఖానునకు తోడ్పడుటకు కొంత సేన పంపవలెను. కాని ఆసమయములో అతిధైర్యముతో సేనలునడపి ముర్తుజాఖానునకు చేదోడుగా గలవాడెవ్వడా అని కులీకుతుబుశాహి దిగ్గుమగ నాలోచించెను. ఆతనినవ

రుస్తుంఖానుడను నొక సర్దారుడు గలడు, అతడు ఒట్టి బడాయికోరు, తానొక గొప్పవీరుడనని అతడు పలుమారులు ఉత్తరకుమారునివలె ప్రజలు కొట్టుచుండువాడు. పాపము కులీకుతుబుశాహి ఈ మాటలు విని నిజముగా రుస్తుంఖానుడు మహావీరుడేయని భావించెను. అందుచే వాఁడు రుస్తుంఖానుని పిలిచి "వీరుఁడా! ముర్తుజాఖాను వెంకటపతిరాయల సేనల నడుమపడి నలిగిపోవుచున్నాడు కొంత సైన్యమును తీసికొనిపోయి అతనికి సహాయము చేయుమనెను. ఈ దుర్ఘట కార్యము నెరవేర్పగలిగిన వీరుడవు నీవొక్కఁడవే. ఇతరులు ఈ సాహసకార్యము చేయునట్టి ధైర్యవంతులు కారు.



వెడ్జివుడ్ బెన్నుగారు

కావున నీవు పదివేల అశ్వికదళమును వెంటబెట్టుకొని ముర్తుజాఖానకు పోమ్ము. అచ్చట నీవే సర్వసైన్యాధిపత్యమును వహించి వెంకటపతిరాయలను ఓడించిరమ్ము" అని చెప్పి పంపెను.

అందుమీద రుస్తుంఖానుడు పదివేల అశ్వికదళమును తీసికొని ముర్తుజాఖానుకడకు వచ్చెను. సేనకు అంతటికిని తానే అధిపత్యము వహించెను. ఆ మఱునాఁడు రుస్తుంఖానుడు పరిసరములనున్న నదిని దాటి దాని యొడ్డున దళములు విడిసెను. అది అంతయు నల్లరేగడిభూమి [illegible] దిగబడుచుండును. యుద్ధము చేయుటకు వచ్చిన బడాయికోరు

గమనకౌశల్యము లేనివాడౌటవలన దండువిడిసెను. యుద్ధము [illegible] అక్కడ నిలచియుండెను. ముర్తుజాఖాను సహాయముగా గోలకొండనుండి కొత్తసైన్యము వచ్చినదని విని వెంకటపతి రాయలు కూడ యుద్ధమునకు [illegible] తటపటాయించుచుండెను.

ఇంతలో వేంకటపతిరాయల సైనికులు ఏమి ఉద్దేశ్యముతోనో ఒక పల్లెయెద్దును తీసికొనివచ్చిరి. దాని కొమ్ములకు [illegible] సింగారము చేసి దానిశరీరమంతయు వింతవింత రంగులు పూసి మెడకు [illegible] గంటలు గట్టిరి. ఇట్లు విచిత్రముగ నలంకరించిన ఆయెద్దును వారు రుస్తుంఖానుని సేనానివేశముపైకి తోలిరి.

ఆసమయమున రుస్తుంఖానుడు తన సేనానివేశము ముందట [illegible] నిలబడియుండెను. ఘంటానాదముతో [illegible] గంటల ప్రమోతతో వచ్చుచున్న అవింతజంతువు [illegible] యుద్ధము చేయుటకు వచ్చిన అపూర్వ [illegible] పోయెను. [illegible] అతడు [illegible] తన [illegible] పోయెను. [illegible] అతని సైనికులుకూడ [illegible] అగలాటలో [illegible] సైనికులు [illegible] చిక్కులనుండియు వారిని [illegible] మహమ్మదీయుల బలములయందు అశ్విక సైనికులలో నుండెను. కాని [illegible] దిగబడుచున్న [illegible] గుఱ్ఱములు చురుకుగా పని చేసినవి కావు. అందుచే అశ్వసైనికులు ఒకరొకరె శత్రువుల చేతులలో తెగిపడుచుండిరి. [illegible] మహమ్మదీయుల సైన్యము సర్వనాశనము [illegible] ముర్తుజాఖానుకొంత మంది తురకపటాలను వెంటచేసి వేంకటపతిరాయలసైనికుల తో కొంతవఱకు నిలిచిపోరెను, అప్పుడు మిగిలిన మహమ్మదీయులు పలాయనము చిత్తగించిరి. ఆయుద్ధమున మహమ్మదీయులకు అపారనష్టము కలిగెను, రస్తుంఖాను [illegible] అంతయు వేంకటపతిరాయల [illegible]

పలాయనము చిత్తగించి గోలకొండచేరిన మహమ్మదీయులలో [illegible] రుస్తుంఖాను [illegible] కులీకుతుబుశాహి అతని ధైర్యమెట్టిదో తెలిసికొని [illegible] మిక్కిలి అవమానించెను. అందుచేనతఁడు [illegible] తన రాజ్యములో నెచ్చటను [illegible] పని చేసెను.

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

స్థాపితము 1923

హెడ్ ఆఫీసు — మచిలీపట్టణము

బ్రాంచి — కాకినాడ

... హైదరాబాదుపురి ... ప్రోత్సాహము మీద ఆ పట్టణమందు యీ బ్యాంకు బ్రాంచి ... ప్రారంభించుటకు నిశ్చయించబడినది. ... ఇప్పుడికే ... హైదరాబాదు బ్రాంచిష్తే ... [At par] యివ్వబడును. ... యీబ్యాంకు అభివృద్ధి యీ క్రింద కనుపరచిన పట్టి వలన తెలియవగును.

సంవత్సరము.	1925	1926	1927	1928	1929
చెల్లించబడిన మూలధనము.	1,00,000	1,01,000	1,01,000	1,01 000	1 31,000
... మూలధనము,	1 00,000	1,01 000	1 01 000	10,1 000	1,11,000
నిల్వధనము	1,100	2 700	3 900	6,100	11,000
డిపాజిట్లు	73 000	2,62,600	3,17 900	4,15 100	5 47 400
గవర్నమెంటు ప్రోనోట్లు వగయిరాల మీద పెట్టుబడులు,	21,000	62,700	94800	1,14 600	1,20 700
డివిడెండు.	10%	9%	11%	12%	12%
వ్యాపారపు పెట్టుబడి,	2,04 000	3,94,600	4,21,000	4,26,200	7,98 500

రావుబహద్దూరు ... హనుమంతరావుపంతులు

మేనేజింగు డైరక్టరు

... శాస్త్రి ఏమ్. ఏ. ... ఏ. ఏ. బి.

సెక్రటరీ.

ఇతర వివరములకు

ఏజంటు. ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

877 రెసిడెన్సీరోడ్డు. హైదరాబాదు ఆన్నిబాసిన బడియగలరు.

విన్నారా?

మొన్న శనివారం అనగా ఆషాఢ శు॥ ౯ (అమర్దాదు ౨౦ వ తేది) బాలసరస్వతీ నిలయంలో ధర్మబోధక సమాజం వారి సమావేశం అయ్యింది. దానికి అధ్యక్షు లెవరెవ్వరు అయినది పత్రికలో నోటీసులో గూడా తెల్పలేదు. పోని సభ అప్పుడు అదే తెలుస్తుందనుకున్నా, కాని అప్పుడు అధ్యక్ష స్థానమెవ్వరు అలంకరించినట్లు అగుపడలేదు కారణమేమి టో.

సనాతన ధర్మరక్షణం కోసం ప్రతియు గడుసు వినుగులవిరామం లేకుండా ప్రద్మానస చెప్పినట్లు కృష్ణుడు ఐతే అధ్యక్షుడయ్యాడేమో?

ఐతే యీ యుక అగుపడ్డ దయినా అనిజంలోక సహాయాస్తం లేనా? అగుపడ్డావాయీ సనాతనధర్మ భ్రష్టులకు? అని అధ్యక్ష స్థానంగానే అధ్యక్షపీఠ మును నలంకరించిందన్నా, కాని ఇం కొంత సందేహాంయేంటంటె సనాతన ధర్మబద్ధులకు కూడా అగుపడ్లేదంటున్నారే?

ఇక సభసంగతి కొస్తా విచారిస్తాం. మొట్టమొదట లేవ లైబ్రరీల్లో నుండగా నోటీసు వచ్చింది తర్వాత కానీ పత్రికే ధర్మకొన్ఫూర మరింగయ్య శాస్త్రిగారు వేంచేసారు. వారికే అన్యాక్ష్ప ఉపన్యాసం కాం సనాతన ధర్మాభిలాషుల కు శ్రోతలుమాత్రం రాలేదు.

* * * *

వారితో కలిపివచ్చిన వంశికీర్తరపర్ గారు ప్రిదు సనాతన ధర్మాభిలాషులలో సంభాసం స్వాదపరాయణులో తెల్యదు. ఎవరూ సనాతన ధర్మాభిలాషులకే కొవచ్చు! పని కుదెర్చారు, రాలేదు పిల్చుకొన్నావని వెళ్లారు వారు ఆటు వ్చ్లగానే సాక్షాద్బ్రహ్మకుచిలు బుచ్చి లింగయ్య శాస్త్రిగారు వేంచేసారు.

* * * *

వారినిజూచి ఆదివటువు వారి చెన్నుదు జూడనివ్వకపడం చేత సాక్షాత్ బ్రహ్మదే వస్తున్నాడనుకున్నాను కాని కపాలం చేతులో లేకపోవడంచాత సందేహాంకలిగి లైబ్రరీప్యూన్నడి గాను బుచ్చిలింగయ్య శాస్త్రిగారన్నాడు.

ఇంక సభా కార్యక్రమాన్ని గురించి కొస్తా వ్రాయుక పోతే పాఠకులు విసుగెత్తుతుంది

సుమారు ౧౦, ౧౨ మంది శ్రోతలున్నారు. సభ మొదలైంది

* * * *

మొదట సమాజకార్యదర్శిగారు (బుచ్చిలింగన్నశాస్త్రిగారు) సమాజం ఎందుకు స్థాపింపబడ్డదీ వారు దానికోసం యెంతశ్రమపడ్డదీ చెబుతూ తమ స్వార్థపరిత్యాగాన్ని కొ స్తాపాడుకొంటున్నారు. తర్వాత ఉపన్యాసకులు ఉభయభాషా ప్రవీణులనిన్నీ ఆంగ్లేయభాషా కోవిదులనిన్నీ యేమో పొగడారు ఆ తర్వాత ఉపన్యాసకులు లేచి సనాతన ధర్మప్రవర్తనను గురించి ఉపన్యాసించారు

* * *

వారుచెప్పిన వాటిలో ముఖ్యమైన విషయం జాతీయ విద్యను గురుకులాలవద్ద నేర్చుకొనుట మొత్తంపైన వారి ఉపన్యాసాన్ని యేకో మాత్స్యమైన వినవలసిన ఏదో కొత్త విచారపరాయణులకు కూడా పట్టుకోవద్దు

* * * *

ఇక వచ్చినదంటా బుచ్చిలింగన్నశాస్త్రిగారు కృత జ్ఞత తెల్పుతూ చెప్పిన ఉపన్యాసకుల ఉపన్యాసాన్ని గురించి. అదేంటంటారేమో! సనాతనపక్షం ప్రపంచంలో మనదేశాన్ని ఇండియా అంటున్నారట. కొందరు ధర్మభ్రష్టులు సనాతన ధర్మాన్ని నాశనం చేస్తూన్నారట"

సనాతనధర్మ పరాయణులు దిక్కులేనివాళ్లు లేరట జుట్టులేనివాళ్లు పంగనామాలు లేనివాళ్లు అట్టి కృష్ణులు గాంధీజీ మెచ్చుకున్నా తప్పులేదట ఇంటి కరాగానే స్నానం చేసి యజ్ఞోపవీతం మార్చుకొని తపసంధ్యా త్రయాన్ని గన్నది,

కాని నిజానికిలా ఎన్నింటిలో (౧౦)సం వత్సరాలు నానుబంధంగా దానికే సిద్ధం తయారుచేసి ఇప్పుడు వుంది మాత్రం ఎడినాం దేవతలపై నారికేళం పాలుదారలు విన్నన్ని ప్రతి రోజు నుండ్లు తాను చెప్పింది కాకుండా చెప్పకుండా వేదాంతం లేనివారికి మాత్రం ధనవతులు దయార్యాలంట

గ్రామ సమాచారములు

District News

వనపర్తి

(మా విలేఖరి)

గుమ్మడ

ఈ గ్రామమున [illegible] పశువులు [illegible] పశువులు [illegible] చికిత్స చేయించిరి. [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

"[illegible] ప్రచారక మండలి వారు కూడ [illegible] ప్రచారము చేసిన యెడల మతిహితముగా నుండును.

పద్మశాలీయులు మద్యపాన నిషేధము

శ్రీయుతులు [illegible] గుప్త [illegible] గారికి [illegible] మొదలగు [illegible] పద్మశాలీయులందరు [illegible] మందిరమున [illegible] శ్రీ గుప్తగారొక గంటకాలము మద్యపానమువలన కలుగు నష్టములను గురించియు [illegible] ప్రశ్నల [illegible] మరియొక గంటకాలము [illegible] చెప్పుచు [illegible] పద్మశాలీయు లందరు [illegible] తీర్మానముల [illegible]

[illegible] మతమునకును [illegible] ధర్మములకును [illegible] విరుద్ధము [illegible]

[illegible] తీర్మానము చేసుకొనవలెనని [illegible]

[illegible]

హనుమకొండ

ఒక రెడ్డిబాలకుని ఆత్మహత్య

[illegible] హనుమకొండ విడిచి [illegible] దినములపిమ్మట హనుమకొండకు [illegible]

[illegible]

జార్జి సార్వభౌముని ఉపన్యాసము

ఇండియా కార్యాలయభవన ప్రారంభోత్సవము

ఇండియా కార్యాలయపు నవీన ప్రారంభోత్సవము చేయుచు జార్జి సార్వభౌముడిట్లు నుడివెను

నేను ఇచటికివచ్చి మిక్కిలి కుతూహలముగా నున్న యీ నూతన భవనమును బహిరంగపరచుట వలన నాకు చాల సంతసము కలిగినది. నేనును మేరి రాణియు భారత దేశమునకు పోయివచ్చి ఇప్పటికి ౧౫ సంవత్సరము లయినది. అదియే స్మరణీయమగు మా ప్రథమ సందర్శనము. ఈ ౧౫ సంవత్సరములందు భారత దేశము నా అనురాగమును సానుభూతిని యెన్నడును కూడ కోల్పోలేదు. ఎన్నియో మార్పులు జరిగినవి. కొన్ని సంతోషకరములగు విషయములుగూడ కలసి సంభవించినవి గాని యీ కష్టములన్నిటిని అతిక్రమించి భారతదేశము క్రమముగా వృద్ధిపొందియున్నది ప్రపంచమునందలి ప్రజాతులన్నిటిలోను సమానమగు స్థానమును సుస్థిరముగా బడయగలిగి నందులకు నేను మిక్కిలి సంతసించుచున్నాను. ఆ అభివృద్ధికి యీ యిండియాభవనము గూడ ఒక దినమున కొంతవరకు చిహ్నమే యగును.

భారతదేశమునందైక మత్యము

భారతదేశ చరిత్రమునం దిప్పుడు చాల విశిష్టమగు ప్రకరణము లిఖింపబడుచున్నది. ఆ దేశమునం దనురాగము కలవారందరును దేశాభివృద్ధికి సాధకమగు నిర్మాణవిధానమును సిద్ధపరచుటయందే తమ శక్తిసామర్థ్యము లన్నిటిని గూడ నిప్పుడు కేంద్రీకరించుచున్నారు. భావిభారత సౌభాగ్య భవన నిర్మాణమునకు సుస్థిరములగు పునాదులను వేయుటయందే యెల్లవారును గూడ నిప్పుడు దీక్షబూనియున్నారు. ఇట్టి శుభసమయమునందే భారత దేశాభివృద్ధియందలి ఒక దశయొక్క ఆరంభమునకును చిహ్నమనదగిన యీ దినమున మనము బహిరంగపరచుచుంటిమి. ఇటువంటిది చాల శుభోదర్కమనియే నేను భావించుచున్నాను. ఈ భారత కార్యాలయ భవనము దీనిని మాత్రమే గాక మరి పెక్కు విషయములనుగూడ సూచించుచున్నది. నేను యీ భవనమునందలి కళలను చూచినచో భారత దేశమునందలి మతము లయొక్కయు రాష్ట్రముల యొక్కయు సంస్థానముల యొక్కయు లాంఛనములు గూడ నా కిచట గోచరించినవి. వీనినన్నిటిని గూడ సామరస్యము గలిగియుండునట్లు చేయుటయే ఇది ఎక్కువగా భారతదేశము నందలి యైకమత్యము స్నేహభావము మున్నగు సామ్రాజ్యాంతర్గత మహా ప్రదేశమున యితర అధినివేశముల కొరల్యయు భావమునుగూడ చెప్పుచుండును. వేరు దేశములలోను భారతదేశమునుగూడ నొకటిగా చేయునదో ఆట్టి అధినివేశము లన్నిటియొక్క ఐకమత్యమునకునుగూడ నిదర్శనము చిహ్నమే యగుచున్నది. ఈ రెండువిధములగు ఐకమత్యములును శాశ్వతముగా నిలుచునట్లు చేయుటకు నేను మిక్కిలి భక్తితో భగవంతుని ప్రార్థించుచున్నాను.

విపత్కాలములోని విషయము

ఇటీవల కొన్ని నెలలనుండి భారత దేశమునందు యేర్పడిన విపత్తులలో జరుగుచున్న విషయములన్నిటిని నేను చాల ఆందోళనముతో గమనించుచుంటిని. కష్టకాలములలో దారి జూపి దరిజేర్చువాడు పరమేశ్వరుడొక్కడే యను గాఢవిశ్వాసముతో విజయమైన సఖ్యతను మరల కలుగజేయునట్టియు నా భారతదేశమునందలి ప్రజలలో శాంతిని తృప్తిని కలిగింపజేయునట్టియు నను కోరికను అన్నిజాతుల వారిలోను మతముల వారిలోను గాఢతరముగా నాటుకొల్పునట్టియు శుభదినము కొరకు నేను శుభఫలమునందు గాఢవిశ్వాసముతో నిరీక్షించుచున్నాను.

సర్ అతుల్ చటర్జిగారు! మీ యేర్పాటు అన్నియును చక్కగా కొనసాగినందులకు మిమ్ములను మీకు సహాయము చేసినవారి నందరికి ముఖ్యముగా సర్ హెర్బర్టు బేకరుగారిని నే నభినందించుచున్నాను. బేకరుగారు పెక్కుఖండములలో తమ అసమాన మేధాశక్తిని స్పష్టముగా వెల్లడించియుండెను. భారతసామ్రాజ్య ప్రధాననగరమగు ఢిల్లీనగరమునందు ఎన్నియో దివ్యభవనములను స్వయముగా పరిశీలించి కట్టించియుండెను. అట్టి బేకరుగారే లండనునగరములో నిర్మింపబడిన యీ భారత కార్యాలయ భవనము నకు ప్లానులను సిద్ధపరచుటకు గూడ నియమింపబడుట మిక్కిలి సమంజసముగా నున్నది.

విశాలమగు సానుభూతి ముఖ్యతమము

ఇప్పుడీ భారత కార్యాలయ భవనము బహిరంగ పరచబడినదని తెలుపుటకు నేను చాల సంతసించుచున్నాను. దేశముయొక్క భౌతిక సంపదలను వృద్ధినొందించుటకు మాత్రమే గాక యథార్థమగు జ్ఞానమును వ్యాపింపజేయు వలన భారత బ్రిటిషు దేశములలోని ప్రజలలో విశాలమగు సానుభూతిని పెంపొందించుటకు గూడ నీభవనము సహాయకారి కాగలదని నేను విశ్వసించుచున్నాను. విశాలమగు సానుభూతికొరకు పెక్కు వత్సరముల నుండియును నేను కోరుచునే యున్నాను" అని జార్జి సార్వభౌముడు నుడివెను.

ఒక్క మాసమువరకు ఉచితము

౧ తిప్పన్న చరిత్రము	౦-౧-౬
౨ జడకంటిరామ శతకము	౦-౨-౦
౩ బమ్మెర పోతనామాత్య విజయము	౦-౯-౦
౪ క్షయ వ్యాధి	౦-౧-౦
౫ కృష్ణాలహరి	౦-౨-౬
	౧-౦-౦

ఒక రూపాయి వెలగల పై గ్రంథములను ఈ క్రింది గ్రంథముల నోకేమారి కొనువారి కుచితముగా నీయబడును.

౧ వైదికుల నిర్ణయచంద్రిక	౧-౪-౦
౨ సంఘోద్ధరణము	౦-౫-౦
౩ పంచముల చరిత్ర శ్రీ శ్రీ శ్రీ జి. యస్. బీ. సరస్వతీ స్వాములుగారు	౦-౪-౦
౪ హారతీయ స్త్రీ ధర్మములు శారదాబిల్లు చర్చకు చాల అనుకూలము గ్రంథమంతయు శాస్త్ర చర్చయే	౦-౪-౦
	౨౪-౦

మొత్తము ౯ గ్రంథములు ౨ రూ ౦ కు మాత్రమే యియ్యబడును.

ఇట్లు
మేనేజరు
గోలకొండ పత్రికా కార్యాలయము
త్రూప్ బజారు హైదరాబాదు (దక్కన్)

గోలకొండపత్రిక
ప్రమోదూత నామ సం|| ఆషాఢ బ||
శనివారము

మహాత్ముని విడుదల

—

సిమ్లాయందు జరుగుచున్న బ్రిటిష్ శాసనసభ యందు కొన్ని ప్రశ్నలకు జవాబు లొసంగుచు హోమ్ మెంబరుగారు మహాత్ముని రౌండుటేబిల్ సమావేశమునకు విడుదల [illegible] తెలిపిరి. అంతియేగాక అశాస్త్రీయ [illegible] నాయకు లగుటవలన వీరి విడుదలగూర్చిన ప్రశ్న ఎత్తుటయే, భారతీయులకు విషయము [illegible] తెలియును.

పలువురు జ్యోతిష్కులు మహాత్ముని విడుదల గూర్చి ఇదివరకే తెలిపియుండిరి, అట్టివారిలో హోం మెంబరుగారి [illegible] మహాత్ముని విడుదల సమస్య, ఆనాటి [illegible] తెలియకున్నది.

నేటికిని దేశమునందు [illegible] ఎక్కువగా కలదు. బాబు రాజేంద్రప్రసాదుగారు [illegible] నరేగిరి, [illegible] లో శ్రీ [illegible] భారతీయ మానవుల కిరుకు [illegible] పరిపాలన సంఘమువారి కార్యాలయము [illegible] పని యనుమతించినదని [illegible] సంఘము లుగా [illegible] బడెను.

హిందూ ముస్లిం [illegible] ఇట్టి సందర్భమునందే [illegible] బడినది. అందు రాజప్రతినిధి [illegible] రౌండుటేబిల్ సమావేశ కర్తవ్యములగూర్చి [illegible] "ఈ విషయమునుగూర్చి [illegible] చాల శ్రద్ధగా [illegible] నవ ఒకు మొదలవలేకున్న [illegible] ప్రకటనలో [illegible] బడిన పద్ధతులకంటెను [illegible] పద్ధతులను [illegible] న్యాయముగాద ని [illegible] వారి [illegible] నుని [illegible] సభవారికి [illegible] సహాయకము [illegible] విరోధముల [illegible] కావున వీరు ఎట్టి నిరోధము [illegible] తమ [illegible] గలుగుదురు

ఈ విధముగా [illegible] దేశముల ప్రతినిధులను గలసి యాలోచించుటవలన [illegible] దేశములలోని వివిధపక్షములవారు [illegible] సగౌరవముగా [illegible] పరిష్కారములు జరుగగలవని [illegible] వారు నమ్ముచున్నారు. ఈరీతిగా రౌండుటేబిల్ సభవారు [illegible] నిర్ధారణను చేయగలిగినచో [illegible] ప్రభుత్వమువారు [illegible] లో నుపపాదింప దలచిన సంస్కరణ [illegible] కు ఉపధానిమే మూలాధారము కాగలదు" అను ప్రకటనను గాంచియే మితవాదులలో కొందరు అప్పుడే రౌండుటేబిల్ సమావేశమునకేగ ఉవ్విళ్లూరుచున్నారు. జయకరు సేత్తాగార్ల ప్రకటన ఇందుకు నిదర్శనమని తెలిపిన అవాకవింత గానేరదు.

మేమిదివరకే సూచించినట్టుల జాతీయవాదులును, ముఖ్య నాయకులును లేకయే రౌండుటేబిల్ సమావేశము జరిగితీరును. బ్రిటిషు ప్రభుత్వమువారు తమకు ఏయేహక్కుల భారతదేశమున కిచ్చిన బాగుండునో ఆయాహక్కుల గూర్చియే సమావేశమున చర్చింతురు. చర్చించి భారతదేశము మెల్లమెల్లగా అభివృద్ధి చెందవలయునే గాని, [Improvme-nt by slow degrees] ఏకకాలము నందుమనియు ను ప్రవర్తి [illegible] బాగుండదని తెలపుదురు.

కావున మహాత్ముని విడుదల ఇంతలోనే అగునని నమ్మ వీలులేదు

[illegible]

[illegible] విమర్శనలకు పాల్పడిన [illegible] ఇంకను హైదరాబాదులోనే యున్నదని తెలియుచున్నది జూదమాడుట యొక నేరమైయుండ [illegible] లో [illegible] ఉండినప్పటికిని ప్రభుత్వమువారీ విషయమై జోక్యము పుచ్చుకొనకుండుట కేమి [illegible] ఊహించలేము "అవర్ కౌంటిమార్లో" [Our counte marlo] యను పేర "బులిటెన్" పత్రిక సంపాదకీయ వ్యాసము వ్రాయుచు [illegible] బాదులోనే పెద్ద జూదపుకూటము లుండ సికింద్రాబాదునందు చిన్నకూటము లున్నవనేమి [illegible] హెచ్చరించెను. "స్టార్" పత్రికయు నీవిషయము [illegible] బలపరచెను.

బొంబాయి మద్రాసు, కలకత్తా మున్నగు పట్టణములందు ఇట్టి జూదపుకూటము లుండకుండ ఎన్నియో కట్టుదిట్టములు చేయబడినవి. ఇంతియేగాక [illegible] ఎవరి [illegible] జూదమాడువారిని పోలీసు అరెస్టుచేసి శిక్షించుచున్నారు కాని హైదరాబాదు పట్టణమున జూదపుకూటములు బహిరంగముగా కనబడుచున్నవి. దీనిపై ప్రజల ధనము ఎంతయో వెచ్చింపబడుచున్నది కనుక ప్రభుత్వమువా రీవిషయమయి తగు చర్య తీసికొందురు [illegible] యని నమ్ముచున్నాము.

శారదాశాసనము

సికింద్రాబాదులో స్వామి శంకర హరిహర తీర్థ దండిస్వామి గోవర్ధన మఠం గారి అధ్యక్షతన శారదాశాసనము [illegible] జూపుచున్నట్టి సభ సమావేశమై యున్నది. అందు పలువురు వర్ణాశ్రమ బ్రాహ్మణులు శారదా శాసనము మనకు [illegible] గా నున్నదని ఉపన్యాసములనిచ్చిరి. కొందరుమతీయ విపరీతవిషయముల చర్చించి కాలయాపనము చేసిరి.

శారదా శాసనము సుప్రసిద్ధ హిందూనాయకులందరును భారత శాసనసభయందు కోరుట వలన వచ్చినదను సంగతి పాఠక మహాశయులకు తెలిసిన విషయమే. దానిని ఎదురించు చున్నవారు ఏకొద్ది మంది ఛాందసులయి యున్నారు.

ప్రభుత్వమువా రీవిషయమును బాగుగా తెలిసియుండుటవలననే ఏనాడో ప్రవేశపెట్టవలసిన శాసనమును ఉపవ్సరమున ప్రవేశపెట్టిరి దండిస్వాములవంటి స్వాము లెందరో ఇదివరకే బ్రిటిషు హిందూస్థానమున [illegible] రాయించిరి కాని ప్రభుత్వమువారు వీరివాయిదాల వినుటకు సిద్ధముగా లేరు. శాసనము అమలులోనే యుండును. అయ్యది ఉండినచో బాల్య వివాహములు నశించును.

దేవాలయమా? వధ్యశాలయా?

రేపటి దినము సికింద్రాబాదునందు మహాకాళి పండుగ జరుగనున్నది. జనసామాన్యమంతయు అందు ముఖ్యముగా అస్పృశ్యులగు వారు పండుగయందు పాల్గొన నుత్సహించుచున్నారు. వీరు జూచునది దేవాలయమునా అందుండు దేవునా లేక జంతు సమూహమునా? లేక జంతుకళేబరముల నా అనునదియే ప్రశ్న.

సుప్రసిద్ధ జాతీయ నాయకులలో ముఖ్యులును, భారతీయులచే పూజ్యనీయుడుగా తలపబడుచున్న వారును అగు మహాత్మ గాంధిగారు తమ స్వీయ చరిత్రయందిట్లు వ్రాయుచున్నారు. "కాళీఘాట మని ప్రసిద్ధిచెందిన కలకత్తాలో కాళికా దేవిని సందర్శింపవలెనని నేను చాల కాలమునుండి కోరుచుంటిని. నేనచటికి వెళ్లునప్పటికి దేవాలయము నెదుట రక్తము నదివలె ప్రవహించుచుండెను. దాని జూడగానే నా గుండె చెదిరిపోయినది. [illegible] దర్శనము చేయకుండగనే నే నటనుండి వెడలిపోతిని. ఆ ఘోరదృశ్యమిప్పటికిని నాకు కన్నులకు కట్టినట్లు కనబడుచున్నది. మనుష్యుని ప్రాణముకంటె గొర్రె [పెంటువు] ప్రాణము తక్కువని నేను నమ్మజాలను. మనుష్యుని ప్రాణమును కాపాడుటకు గొర్రెను చంపవలెనని గూడ నే నంగీకరింపను. మనుష్యుడు కాత్మ [illegible] శక్తి కలుగును. గొర్రెలకు లేదు కావున గొర్రెనే మనుజుడు కాపాడవలెను. [illegible] శక్తి యుండినచో గాని మనుష్యుడు కూడా [illegible] జాలడు."

కావున ప్రజలు [illegible] కాలయమునకు [illegible] శాలగా మార్చక సర్వభూతదయాతత్వమును చూపుచు సాత్విక పూజల సలిపి పండుగను జేయుదురుగాక!



గుంటూరు మునిసిపాలిటీ

జాతీయపతాకమెత్తివేయ తీర్మానించిరి

గుంటూరు జూలై 4.—పదిమంది సభ్యులు కోరినందున మునిసిపల సంఘ ప్రత్యేకసభ జాతీయపతాకముగూర్చి పునరాలోచన చేయుటకై [illegible] చేసిన సమావేశమయ్యెను. [illegible] అధ్యక్షత వహించిరి. [illegible] 24 మంది హాజరైరి. [illegible] తీర్మానము [illegible] వాదించిరి. [illegible] 24 వ తేదీన పతాకమును సభ్యులందరు [illegible] ప్రాతినిధ్యాలు [illegible] యున్నందున, మునిసిపలు భవనముపై [illegible] పతాకము గూర్చి అనుకూలముగ [illegible] ఓటు చేయు స్వేచ్ఛ సభ్యులకు లేనందున [illegible] లేక [illegible] ఈ తీర్మానము [illegible] సీతారామయ్య [illegible] బలపరచిరి.

తీర్మానము [illegible] అనుకూలముగ ఓటు చేసిరి [illegible] నుండిరి. అందుచే ఓడిపోయెను. పి. సూర్యనారాయణ పి. [illegible] రామయ్యగార్లు లేచి వెడలిపోయిరి

"జాతీయ పతాకమును మునిసిపలు భవనముపై నుంచుటను గూర్చి గుంటూరు జిల్లా మేజిస్ట్రేటుగారు ప్రత్యేకారము చెప్పుచు [illegible] వ్రాసినందున, [illegible] చేసిన తీర్మానము [illegible] సదరు పతాకమును తీసివేయవలెనని [illegible] తీర్మానించుచున్నారు." ఈ తీర్మానమును వి. వి. [illegible] గారు బలపరచిరి టి. [illegible] గారు బలపరచిరి. [illegible] మంది అనుకూలముగ ఓటుచేసిరి, [illegible] ప్రతికూలురు లేరు.

జాతీయ పతాకము [illegible] సభ్యులందరి సమక్షమున తీసివేయబడినది.

రాజప్రతినిధి ప్రకటన

అసెంబ్లి స్టేటుకౌన్సిలు సంఘముల సంయుక్త సభలో ఉపన్యసించుట

భారతదేశమునందు రాజకీయ ప్రాముఖ్యమునకు చాల మార్పులు కలిగినవి. వీనిలో రాజకీయ సంస్కరణము లుగూడ అల్పముగ పరిగణింపదగినవి కావు. భారతదేశమునందు జాతీయభావము అతిశీఘ్రముగనే వృద్ధినొందు చుండెను. బ్రిటిషువారి ఆధిపత్యము వలనను భారత దేశము నా ... బ్రిటిషు విద్యావిధానము వలనను ... ఇతర దేశములలో యొక్క అభివృద్ధి ... భారతదేశమునందును ... అభివృద్ధి ... భారతీయులు ... బ్రిటిషువారు భారతీయుల ... [illegible]

[illegible]

రౌండుటేబిలు సభ

[illegible]

స్వపరిపాలన యోగ్యత

[illegible]

చాలెంజి రూపాయలు ౧౦౦౦

నిజాము కాలేజీ సమీపమున నార్మల్ స్కూలు హాలులో గురువారము 10 వ జులై ౭ వ మహాదేవరునుంచి ప్రతిదినము కలియుగాన్ని అభినవద్రోణుని రెండు ప్రదర్శనములు

శుల్కవివరము:—

రూ 1, అణాలు 8, 4, 2

స్వామి కొరకును, అట్టిదేశమునకు సహాయము లభించుటచే బలము నొసంగుటకును గోరుచున్నాను అటువలె కలుగగ ఆను. కావున భారతదేశ నాయకులు యీ ఉత్తమ మార్గ ముననే అవలంబించునట్లు భగవంతుడు అనుగ్రహించుగాక యని నేను భగవంతుని ప్రార్థించుచున్నాను.

జాబులు

శ్రీ అంజయ్యగారికి.

(భారత ఇండస్ట్రియల్ కంపెనీ స్థాపకులుగా నుండినవారికి)

అయ్యా,

తామేదో ఖద్దరుకంపెని పెట్టి దేశసేవ చేయ దలచి నామోట్టినా ననేకులు తమ ప్రోత్సాహముచే తమ కంపెని వాటాలు తీసికొనియుండిరి. ఇంతియె కాక నేను సుమారు ౩౦ వాటాలను నా స్నేహితులతో విక్రయించియుంటిని. తుదకు కంపెని దివాలా తీసినదని తెలపితిరి. అట్లు తెలిపియు సుమారు సంవత్సరమాయెనో యేమోకాని వాటాదార్ల క్షేమమయిన ఇయ్యవలసియుండునా లేదా? ఇయ్యవలసియుండిన యీపాటింతవరకును నియ్యకుండుటకు కారణమేమి? మీరును మీ డైరెక్టర్లును నేమి నిర్ణయించినారో యేమి యభిప్రాయముతో నున్నారో దుర్వ్యాఖ్యముగా నున్నది.

ఒక వాటాదారుడు

భారత దేశీయులు విదేశవస్తువులపై వెచ్చించు ధనసంఖ్య

౧౯౨౭-౨౮

విదేశలవణము	ఒకకోటి ౪౩ లక్షలు
విదేశపారాయి	రెండుకోట్ల ౯౫ లక్షలు
విదేశ పొగాకు	రెండుకోట్ల ౭౩ లక్షలు
విదేశ ఔషధములు	నాల్గుకోట్ల ౯౧ లక్ష
విదేశ బండ్లు	౧౧ కోట్లు
విదేశ నబ్బులు	ఒకకోటి ౨౫ లక్షలు

కోదుమూరు

(ఒక విలేఖరి)

ఇది ఖమ్మము దూరాకోలోని యొక చిన్న గ్రామము. ఇటీవల ఇచ్చట మద్యపాన నిరసనమునకై కొంత ప్రయత్నము జరుగుచున్నది. కొంత ప్రయత్నముపిమ్మట సుమారు ౮౦ మంది కల్లుసారాయి త్రాగమని ప్రమాణములు చేసినారు. ఈపని జనులకు మెల్లగా బోధించుటవలన జరిగినది కాని అంతకంటె మించి మరేదియు లేదు. నిజాము రాష్ట్రములోని తెలుగు జిల్లాలలో త్రాగుబోతుతనము మహారాష్ట్ర జిల్లాలకంటె ఎక్కువగానున్న సంగతి అందరికిని తెలియును. కనుక ఈ పనివలన జనుల దారిద్ర్యమును పోగొట్టి, వారి నీతిని వృద్ధిపరుప వచ్చును. యువకులీ గ్రామమున పనిచేయు చున్నారు.

పోలీసు మహాశయులు

కాని ఈమాత్రపు పనికూడ ఖమ్మము పోలీసువారికి గిట్టలేదట! ఈవిషయమున కృషిచేయుచున్న యొక యువకుని పిలిచి 'ఏమి దుష్ప్రచారము చేయుచున్నావేమి?' యని విచారించిరట! "మంచిపని కనుక చేయుచున్నాను" అని జవాబు పలుకగా, కోపదృష్టితో వీడ్కొలిపిరి. ముందు వీరు ఏపద్ధతి నవలంబించెదరో చూడవలసియున్నది.

పల్లెటూళ్లలో

ఈ మద్యపాన దురభ్యాసమువలన జనుల కష్టముల పాలగుచున్నారు. నిజాము ప్రభుత్వమువారి అబ్కారీశాఖాధ్యక్షులు కొంతకాలముక్రింద 'మద్యపానము తగ్గించుటయే ప్రభుత్వమువారి పాలిసీ' అని ప్రకటించియుండిరి. అట్టిస్థితిలో ప్రభుత్వమువారు ఈగ్రామ యువకుల చేయుచున్న మంచిప్రయత్నములను ప్రోత్సహింతురని నమ్ముచున్నాము.

జనిగారికి శిక్ష

పదవ తేదినాడు నాట్యములలో ఆటవిశాసన ధిక్కారము కావించినందున శ్రీజనిగారు, అరెస్టుచేయబడి ఆరు మాసములశిక్ష విధింపబడిరి.

౩౦౦ వలంటీర్లు

లాహోరులో అరెస్టు చేయబడిరి

విక్రయ నిరోధశాసనము ధిక్కరించినందున మూడు వందల వలంటీర్లు నేటివరకు అరెస్టుచేయబడిరని తెలియుచున్నది.

నేటి వరకు నిర్బంధింప బడిన భారత యోధుల సంఖ్య

పారసీలు	౭౧
స్త్రీలు	౯౯౯
మహమ్మదీయులు	౭౪౫
హిందువులు, యితరులు	౭౧౩౪౭
	౮౧౫౯౧

రౌండు టేబిల్ సభ

భారత శాసన సభలో ప్రశ్నోత్తరములు జరుగు సమయమున హోం మెంబరుగారు మహాత్ముడు రౌండు టేబిల్ సమావేశములో పాల్గొనడని తెల్పిరి.

హంగరీ స్వాతంత్ర్యోద్యమము

సారథి

ఆస్ట్రియా హంగరీ దేశములు రెండును ఒకే యొద్ద క్రిందను సంఘటితమగు నెప్టెంబరు దొరతనము క్రిందనుండె నుప్రధాన రాజ్యములై యుండెను. ఆసమయమున ఆస్ట్రియా హంగరీ దేశీయులలో కొందరు సహోదేశము పరరాజ్యముల క్రింద నుండుట తగదని రెండు దేశములు హింసాకాండతో తీర్పు తిరుగుబాటును సాగించి స్వాతంత్ర్యమును సంపాదించిరి.

హంగరీ దేశీయులు సహజముగ శాంతజీవనము వారిం దు కృషికులు. అందువలన వారు గ్రామీణ వ్యవహారము లందంతగ సౌఖ్యము కలుగ జేసికొనుచుండిరి. దానికి తోడు ఆస్ట్రియా హంగరీ దేశముల ముఖ్యనగరము ఆస్ట్రియా యందు గల వియన్నానగరమున నుండెను. ఇదియె యదనుగ ఆస్ట్రియా ప్రభువులు హంగేరియనులపై తమ అధికారము గావించుకొనిరి. రాజకీయముగ అధికారము లెక్కువగ పోయినప్పటికిని హంగేరియనుల కా ప్రభుత్వ విధానము నెట్టి అధికారముగాని లేకపోవుటయేగాక వారికి ప్రతినిధ్యముకూడ లేకపోయెను. హంగరీ దేశమందలి యుద్యోగములన్నియు ఆస్ట్రియావారికే యొసగబడెను.

కొందరు హంగరియనులు ఈ యన్యాయమును తిలకించి సహాయ్యసంఘమును స్థాపించి నెలకొల్పి ప్రయత్నములను సాగించుచుండిరి. దాని నెట్టులో పడకట్టి ఆస్ట్రియా ప్రభుత్వము అధికారుల సహాయమున నిరోధించెను. అంతటితో అది తిరుగుబాటు అంతమొందెను.

అనంతరము పదునేడు వత్సరములు ప్రభుత్వము నిరాఘాటముగా సాగుచునే యుండెను. కాని మధ్య హంగరీ దేశస్థులు మాత్రము ప్రజలకు స్వాతంత్ర్య మనే భావము నొసంగుచు ఉద్రేకములను రెచ్చగొట్టుచునే యుండిరి. ఆ తరువాత ఆస్ట్రియా చక్రవర్తి "డియటు" అను సభాలోచనా సభ నొకదానిని నెలకొల్పెను. ఈ సభ 1825–వ సంవత్సరములో ప్రారంభింపబడిన సమయమున హంగరీ దేశములో జాతీయ జీవనము చేయు కొందరు ప్రముఖులు ప్రజలకు తెలియ పర్చెను. ఆసభలో యువకుడగు కౌంట్ జేమ్స్ యను సభ్యుడొకడు హెచ్చరించెను. ఆస్ట్రియా భాషలో మాట్లాడుట మాని హంగరీభాషలో ప్రథమమున మాటలాడెను. సభయందలి వృద్ధులందరును నవ్వసాగిరి. కాని యువకులలో మాత్రమే నూతన ఉత్సాహ మారంభమాయెను. ఉపన్యాస నంతరము సభ్యులందరును కరతాళధ్వనులతో మారుమ్రోగెను.

రాజకీయ నాయకులు.

భూస్వామి ఫ్రాన్సిస్ డీక్, బారిస్టర్ లూయీకొ సూత్ అను నిద్దరును హంగరీ రాజకీయ నాయకులైరి. జాతీయాదర్శములకొరకు కార్యసాధనమును చాల్పుటకు వీలు లేకుండ చేయు మితవాదము అన్ని వేళల అన్ని దేశముల యందు నుండును. ఆస్ట్రియాతో మనము యుద్ధ మొనరింపలేము. అటువంటి సమయమున ప్రభుభక్తివిశ్వాసమును మాపుము కొంచెము నిడ పుటకన్న మనమేమి చేయగలము? అని మితవాదులు అడుగుచుండిరి. మన విషయములను వివరముగా వర్ణింపవలసివచ్చినది. ఎవరు మితవాదులు తెలుసుకున్నారు? ఆ న్యాయము జరుగుచుండుట తెలిసియు అంతులేని నిరసనభావమును చూపని దేశముయొక్క నైచ్యమును వర్ణించుటకు మనభాష చాలదు. మాటలాడకుండ నుండుటవలననే బానిసత్వమును మనపాలు చేసికొనుచున్నారము. అవశ్యమగు న్యాయముకొరకు పోరాడనిదేశము ధ్వంసమగు నపుడు అది శమించి తీరును" అని డీక్ తీవ్రముగ సమాధాన మొసగుచుండెడివాడు.

1826–వ సంవత్సరములో డియటు సభ తీర్మానించిన విషయములగురించి ఆస్ట్రియా ప్రభుత్వము సక్రమ నిర్ణయమును ప్రదర్శింపలేకపోయెను. అందువలన నా సభ రద్దుగావింపబడెను. కారాగార మందుంచబడిన బారిస్టరు కొసూత్ను అతని అనుచరులను విడుదల చేయవలెనని సభ అదివరకు నిర్ణయించినది. "మీరు మితవాద మార్గమును పట్టు నెడల వారలను విడిపింతుము"ని ఆస్ట్రియా ప్రభుత్వము తెలియజేయగ మిత్రులకన్న దేశ మెక్కువగాన అందుల కంగీకరింపజాలమని డీక్ మహానాయకుడు ప్రత్యుత్తర మొసంగెను.

కొసూత్ విడుదల.

కొసూత్ కడకు విడుదలయాయెను. అతడు హంగరీ భాషలో ప్రచురించిన "పెస్టు గెజెటు" అను పత్రిక ప్రచారకుడు ప్రారంభించి సాగుచుండెను. ఆ పత్రికను చాలి నరేగాని హంగరీ దేశీయుల హారము నెవరు చేయగలరు? "ఏ సమస్య వచ్చినను ఈ విషయమున కొసూత్ అభిప్రాయమేమి" అని ప్రశ్నించుచుండెడివారు. కొసూత్ అభిప్రాయములు హంగరీ దేశమంతటను యీవిధమున ప్రతిధ్వనించుచుండెను. పన్నుల భారమును తగ్గించవలెననియు హంగరీభాష రాజభాషగా చేయవలెననియు అతడు వాదించెను. ఆస్ట్రియా ప్రభుత్వము రెండవ కోరికను సమ్మతించెను కాని పన్నుల భారమును మాత్రము తగ్గింపలేదు.

పరిశ్రమలు.

కొసూత్ యిందులకు తగిన విధాన మరసెను. దేశమున ఒక పరిశ్రమ సంఘమును నెలకొల్పి పలయు వస్తువులన్నియు హంగరీలోనే తయారుచేయింప మొదలిడెను. ఇందువలన ఆస్ట్రియా ధనికులకు నష్టము వాటిల్లెను. అందుమీద ప్రభుత్వము మోసపూరితమను పనికిరాదనెను. కాని హంగరీయుండదరి 13 కౌంటీలసంఘము ఈ పరిశ్రమ సమితియందె నిలుకొనియుండెను. ప్రభుత్వమువారు కొన్నాళ్ళగా మాటాడలేకపోయి నా సంఘసభ్యులను తొలగించి తమ స్థానములందు ఆస్ట్రియావారినే యుద్యోగులుగ నియమించెను.

ఎన్నికలు

1847–వ సంవత్సరములో మరల యెన్నికలు జరిగినవి. అందుకు ఫలితముగ కొసూత్ ఆర్థికశాఖామంత్రి యాయెను. డియటు సంఘము సంపూర్ణ స్వాతంత్ర్యమును సాధించెను. హంగరీప్రజలే మాదు పట్టునలభించిరి. పబ్లిక్ విద్యాశాఖా మంత్రిగ జోసెఫ్ యీయొ డీక్ న్యాయశాఖా మంత్రిగను నియమింపబడిరి. ఇంక విజయముచేకూరునని ప్రజలు ఆనందముగ నుండిరి.

కాని ఆస్ట్రియా ప్రభుత్వ ప్రోద్బలమువలన క్రొయేషియా సర్వియా మున్నగు దేశీయులను హంగేరియనులకు తిరుగుబాటొనరించిరి. హంగరీ సైన్యములు ధైర్యముతో పోరాడి విజయమొందెను. తరువాత కౌంటు లెంబర్గు అను ఆస్ట్రియనుని సైన్యాధిపతిగా ఆస్ట్రియా ప్రభుత్వము పంపెను. కాని డియటు అతని నంగీకరింపదాయెను. దుష్టపన్నుగడ పోవలెనని ప్రభుత్వము అతని బలవంతపరచెను కాని పాపమాతడు హతుడాయెను. ఇంకా పెట్టు మీదను ప్రభుత్వము సైన్యముల నంపెను. డియటు సంఘము ధైర్యమును కోల్పోలేదు. విప్లవ నాయకుడగు ఆర్థర్ గ్రీగరీ నాయకత్వము క్రింద సైనికులు పోరుసల్పి కొంతకాలము వరకు దేశమును కాపాడెను. అనంతరము వెనుకకు మరలవలసివచ్చెను.

చక్రవర్తి డియటు సంఘమును రద్దుపరచెను. కాని డియటు అందుల కంగీకరింపలేదు. అట్టుల చేయుట న్యాయవిరుద్ధమని వారి భావము. ఎక్కుడెరాచిన ప్రభుత్వపు పిస్తోలులు నెలకొల్పబడెను. డీక్ సంతోషము పట్టజాల కైనను ఏ యిను తగ్గలేదు. ప్రజలను మాత్రము దౌర్జన్యములకు గురికాగవలదని హెచ్చరించెను. "నిరాయుధులగు మనము విజయమొందుటకు తగిన సాధనము దౌర్జన్యరహితమగు సహాయ నిరాకరణమే" యని ప్రకటించెను. డీక్ కోరినవిధమున ప్రతి గ్రామమును పోయి "దౌర్జన్యమును విడిచి మిగిలినమార్గము లన్నింటి ననుసరించుచు మీరు ప్రభుత్వమును ప్రతిఘటింతురు" అని హెచ్చరించెను. ఆస్ట్రియా తరపున పన్నులకై రాగ, హంగరీయులు యిచ్చుటకు నిరాకరించిరి. పోలీసులువచ్చి ప్రజలసొత్తును వశము చేసికొనిరి. వేలము వేయు హంగరీ వేలంపాటదారులు లేరు పని చేయుటకు. అందుమీద ప్రభుత్వమువారు ఆస్ట్రియా వేలంపాటదారులను రప్పించిరి. కాని వాటపోటువారెవ్వరును కొనలేదు. సామానులను స్థిరముగ నుంచుటకు ఏమిలు కొనిన పన్నులను మించిపోవుచున్నవని ప్రభుత్వము గుర్తించెను.

ఆనాటి నిర్వహణ్యా నగరమున యుసేరియలో హోట్లు మీదటను సమావేశమైయున్న దోక్క హంగరీ ప్రతినిధులకు తెలియగోరెను. ఇటీవలనే జరిగిన ౧౯౨౩ వ సంవత్సరము పూర్వ మాసమున ఆస్ట్రియా నిరంకుశ ప్రభుత్వదేశము యొక్కమును వచ్చెను. చక్రవర్తి డీకన్ను పిలిపించి ప్రస్తుతపరిస్థితి మనసెను. హంగరీ ప్రజలు నమ్మకలిగియుండిరి డీక్ మహాభాగా మనసునకు ఇచ్చిన "సహాయము నేను చేయలేను" అనెను.

"ఈ పరిణామ సాగింపుట నాకు సమ్మతము లేదు" అని డీక్ మహాభాగ మొదగెను.

ఆస్ట్రియా ప్రభుత్వమున కోపము యొక్క రోషము తోచసాగెను. హంగరీప్రజలు పట్టినపట్టు విడువకుండ నుండిరి. దినదినమును ఆస్ట్రియా సైన్యములు మహా దుస్థితియం దుండెను.

ఒకవంక స్వదేశమందలి వ్యవహారములను మానుకొనవలసివచ్చెను. యింకొకవంక హంగరీదేశమందలి జాతీయమహాసభ అందోళన తీవ్రరూపము దాల్చుచుండెను. ఆదేశమందుంచబడిన సైన్యములన్నియు తిరిగి ఆస్ట్రియాకు రప్పింపబడెను. హంగరీ కేసీయులు యుద్ధమునకుగాని కలహమునకుగాని పూనుకొనలేదు. హంగరీయులు పన్నులనిచ్చుట మానుకొనిరి. ఆస్ట్రియా దేశమునుండి ఒక్క వస్తువు కూడను దిగుమతి చేయుట మానుకొనిరి.

ఎంతటి ప్రభుత్వమైనను ప్రజల సహకారము లేనిదే యెట్లు సాగగలదు! ఎంతమంది స్వజాతీయుల ఉద్యోగము పోవలసి వచ్చెను!

కడపటికి ప్రభుత్వము దిగివచ్చెను. రాజ్యాంగ విధానము సవరింపబడెను. డీక్ మహాశయుని కృషివలన హంగరీ సర్వస్వతంత్ర జాతీయమైన భోగము పొందగలిగెను. హంగరీ దేశము స్వాతంత్ర్యము సంపాదించుకొనగలిగెను. సామ్రాజ్యవాదులు స్థాపించియుండిన స్వాతంత్ర్య ధ్వజమునకు నేటివరకు హాయిగా సాగుచు అదే యూరపులో సర్వ సౌఖ్యములను గూర్చుచున్నది.

[ఆనంద వాణి]

వింతలు విశేషములు

పంచసోదరులు

సలిటానుపాలోని రంగ్ బిస్టా కెంగ్ ఎస్టేట్ మేనేజరు ముక్ అప్పలస్వామి ఇటీవల నొక స్త్రీకి ౫ గురు పిల్లలు కలిగిరి. తల్లియు పిల్లలును ఆరోగ్యముగానే యున్నారు.

సముద్రముపై ఇల్లు

సముద్రయానము చేయువారల కొరకై నొక గొప్ప స్టీమరు నిర్మించబడెను. దానియందు ౯౦౦ గదులున్నవి. ఇందు ౪౦౦౦ గదులు గలవు ౫౦౦౦ జనులు ప్రయాణము చేయవచ్చును.

బ్రిటను దేశమునందు అపాయములు

౧౯౨౮ వ సంవత్సరమున బ్రిటను దేశమందలి వీధులందు తగిలిన దెబ్బలవలన మృతినొందినవారల సంఖ్య ఈ క్రింద వివరింపబడినది

	మరణించినవారు	గాయపడినవారు
౧౯౨౫	౪౯౫౫	౧౩౬౬౮౮
౧౯౨౬	౫౩౨౯	౧౩౩౮౮౮
౧౯౨౭	౬౧౪౬	౧౪౮౫౭౫
౧౯౨౮	౬౧౪౮	౧౬౪౮౩౮

వీధులందు మోటారుకారుల దెబ్బలచే మరణించినవారు

	మరణించినవారు	గాయపడినవారు
౧౯౨౫	౨౭౭౫	౭౦౬౭౫౩
౧౯౨౬	౨౯౪౯	౭౮౫౧౪౨
౧౯౨౭	౨౯౩౫	౯౪౧౦౬౫

ఇనుగుర్తి

కాలమానము

మృగశిరకార్తి ప్రవేశించినది మొదలు అక్కడక్కడ వర్షములు పడినవి. ఆర్ద్ర కార్తిలో పడిన వర్షములకు చెరువులకు నీరు చేరెను. మూడు వారములు (ఆర్ద్ర గడువులు) నిండవచ్చినది. కాని పశువులకు మేత యేమాత్రము దొరకుటలేదు.

పశువుల స్థితి

పశువులకు మేత దొరకుటలేదు; భూమిపై పచ్చిక యిలేదు, కనుక ఈ కారణమున పశువులు ఆకలిచే చచ్చిపోవుచున్నవి. పశువుల యజమానులు ప్రాణరక్షణార్థము వరిగడ్డి లేనందున మారుమూల ప్రదేశములవద్దకు పోయి నాలుగవ ఆకు తెచ్చి తమ పశువుల కడుపులను నింపుచున్నారు. అతివర్షములు, దరిద్రముల చేయునదిలేక ఉపేక్షించి ఆకలిచే చచ్చుచున్నారు. మేత లేనికారణమున చచ్చి, తిరిగి లేవనివి సుమారు ౧౦—౨౦ పశువులు చచ్చిపోవుచున్నవి. కర్షకులు, పశుస్వాములు దుఃఖమున మునిగిరి.

రైతులు

పశువులు చచ్చిపోవుటచే వ్యవసాయమునకు భూమిని దున్నుటకు మరల క్రొత్తగ పశువులను కొనుటకు ధనవంతులు సాహుకారులవద్ద వడ్డీకి అప్పుతెచ్చి పశువులను కొనవలసివచ్చెను. తమ వ్యవసాయమున్న తీరును చూచుకొని దుఃఖించుచున్నారు. కొంద రు మిగిలియున్న పశువులను సంరక్షించుకొనుటయందు తమ కృషి చేయుచున్నారు. కొందరు ఆట్లు చేయలేక పశువుల కొరకై బాధపడుచున్నారు.

జనులఆరోగ్యము

పశుసంరక్షణమందే నిరంతరము నిమగ్నమైయున్న కర్షకులకు తమ ఆరోగ్యము గూర్చి విచారించుటకు అవకాశములేక మలేరియా జ్వరము వచ్చి బాధపడుచున్నారు.

నిస్సహాయులు

జనులకు మరణము కలుగు వ్యాధులు వ్యాపించి దుఃఖపడుచున్నారు. సర్కారువారు సహాయము చేసి ప్రజలకు మందులనిచ్చి పశువుల కొరకు ఆరోగ్యశాఖవారు నిపుణులను పంపించుటయే కర్తవ్యము. (పశువుల వైద్యులను) పంపి జనులను రక్షించుచున్నారు అని రైతులకు ఆశ కలుగుచున్నది.

పచ్చిమేత పట్టాలు

ఈ గ్రామమున పచ్చిమేత పట్టాదారులు ప్రభుత్వమువారు పాలకులు వలన పుట్టినదని పట్టాదారులు దేశములకు తెలియజేసిరి. అవి గుట్టలపైనున్నవి. పచ్చిమేత పట్టాలు సహాయముగా పట్టాదారులకు లభించునని తెలియజేసిరి. పట్టాలు ప్రభుత్వమువారు ఇప్పటికి ఇవ్వలేదు. పచ్చికలేనికారణమున పశువులు చచ్చిపోవుచున్నవి. కావున ప్రభుత్వమువారు వెంటనే పట్టాలిచ్చి ప్రజల కష్టము తీర్పవలెనని కోరుచున్నారు.

కీర్తాయి గొటాలు

[illegible] నడుచున్న దారిలో, నిజాముచారి బదారు సమీపమున గుట్టలపై కోతులు, ఎలుగుబంట్లు, పులులు తిరుగుచున్నవి. ప్రయాణికులకు భయము కలుగుచున్నది. వారు తమ దారిని విడిచి పోవలసి వచ్చుచున్నది. ఈ బాటలో చాలా దొంగతనములు జరుగుచున్నవి. కొన్ని మాసముల క్రింద ఒక్కవారపు దినమున ప్రయాణికుల నిర్భయముగా పోనివ్వకుండ దొంగలు దారికాచి దోచుకొనిరి. బాటకు చుట్టును ప్రయాణికులకు సౌకర్యము కలుగునట్లు చెట్లను కొట్టివేయవలెనని ప్రజలు కోరుచున్నారు. ఒక పోలీసు ఔట్‌పోస్టు ఏర్పాటు చేసినచో ప్రయాణికులకు భయము తొలగును. బాటకు ఇరువైపుల నున్న అడవిని కొట్టివేసి ప్రయాణీకులకు సౌకర్యము కలుగజేయవలెను. ఇది ఈ బాటయందు ప్రయాణించు జనుల కోరిక. ఈ విషయమున గ్రామపంచాయతివారును, ప్రభుత్వమువారును త్వరగా శ్రద్ధ వహింపవలెను.

ఆకస్మిక మరణము!

ఇనుగుర్తి గ్రామమున నివసించు సంజీవరావుగారి కుమారుడు చావుబ్రతుకులలో నుండగా ఈ గ్రామ వైద్యులు చికిత్స చేసి కొంతవరకు నయము చేసిరి. కాని మరల ప్రమాదకరముగా వ్యాధి తిరగబెట్టి నందున మరణించెను. వైద్యసౌకర్యములు లేకపోవుటచే ఇట్టి మరణములు సంభవించుచున్నవి. గ్రామములకు వైద్యసహాయము చేయవలసియున్నది.

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.